క్లుప్తంగా

రైతు సదస్సు కరపత్రాల ఆవిష్కరణ

ఉంగుటూరు: గిట్టుబాటు ధర–కొనుగోలు సమస్యలపై ఈనెల 12వ తేదీన ఏలూరులో జిల్లా రైతు సదస్సు నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసు వెల్లడించారు. కైకరంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో సదస్సు కరపత్రాలను ఏపీ కౌలు రైతు సంఘం నాయకులు గురువారం విడుదల చేశారు. శ్రీనివాసు మాట్లాడుతూ కేంద్రం ప్రకటించిన ధాన్యం గిట్టు బాటు ధర రైతుకు ఏ మాత్రం చాలదన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, జిల్లా కమిటి సభ్యులు కోనా శ్రీనివాసరావు, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కన్వీనర్ కోర్ని అప్పారావు, కో కన్వీనర్ వెజ్జు శ్రీరామచంద్రమూర్తి, రైతులు పాల్గొన్నారు.

ఎంపీ కోటగిరిని కలిసిన కొఠారి మోహన్



ఎంపీ శ్రీధర్‌ను సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ లింగపాలెం మండలాధ్యక్షుడు మోహన్

దెందులూరు: ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్‌ను ఎంపీ కార్యాలయంలో లింగపాలెం మండలం నూతన వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొఠారి మోహన్ మర్యాద పూర్వకంగా కలిశారు. మండల అధ్యక్షుడిగా నియమితులైన విషయాన్ని తెలియచేశారు. ఈ సందర్భంగా ఎంపీ కోటగిరి శ్రీధర్‌ను కొఠారి మోహన్ సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో లిడ్క్యాప్ ఏపీ డైరెక్టర్ సొంగా సందీప్, కోటగిరి హరీష్, మధు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

దసరా ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

నిడమర్రు: బువ్వనపల్లిలోని ఎమ్మెల్యే నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో గ్రామ దేవత వడలమ్మ అమ్మవారి ఆలయం వద్ద నిర్వహించే దసరా నవరాత్రుల కరపత్రాన్ని ఎమ్మెల్యే వాసుబాబు చేతుల మీదుగా కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈనెల 15 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల కర పత్రాన్ని కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు అందించి ఉత్సవాలకు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సంకు పుల్లయ్య సాదరంగా ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, కమిటీ సభ్యులు తోపు సూర్యచంద్రరావు, అల్లుమోలు ప్రసాద్, పంజా రాంబాబు, వంకాల సుధాకర్, కోసూరి శ్రీను, కిలారి రవి, వెల్లంకి నరేష్, కాన్వెంట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులపై దాడులు చేసేవారిని శిక్షించాలి

గణపవరం: విద్యార్థినులపై అత్యాచారాలు, హత్యలకు పాల్పడుతున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించాలని ఏబీవీపీ ఏలూరు విభాగం కార్యదర్శి వెంకటేష్ కోరారు. బుధవారం గణపవరం పోలీస్ ఐలాండ్ సెంటర్‌లో విద్యార్థినులపై దాడులకు వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించారు. భీమవరానికి చెందిన విద్యార్థినిపై అత్యాచారం, భవ్యశ్రీ హత్య విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉంగుటూరు విభాగం కార్యదర్శి కె.జితేంద్రనాద్, ఏబీవీపీ పట్టణ కన్వీనర్ సందీప్ విద్యార్థినులు జయలక్ష్మి, ఝాన్సీ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రధాన రోడ్లపై నినాదాలు చేస్తూ ప్రదర్శన చేశారు.

మద్యం పట్టివేత

ఉంగుటూరు: తల్లాపురం గ్రామంలో అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న గగ్గాల రామచంద్రరావును చేబ్రోలు ఎస్సై స్వామి పట్టుకున్నారు. అతని వద్ద నుంచి 21 క్వార్టర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన



పెరుగ్గూడెంలో కొబ్బరి మొక్కలను పరిశీలిస్తున్న సభ్యులు

దెందులూరు: కూలీలు, రైతులు, ఆర్థికాభివృద్ధి జీవన విధానం మెరుగుపరచడానికి, వలసలు నిరోధించడానికి అమలు జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం అమలు తీరును పరిశీలించడానికి వచ్చామని గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరేట్ (అమరావతి) బృందం పీ.నాగరాజు, ఎన్. లక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని పెరుగ్గూడెం, గోపన్నపాలెం గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పంపిణీ చేసిన మొక్కలను పొలాలకు వెళ్లి నేరుగా పరిశీలించారు. రైతులను అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. భూగర్భజలాలు పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన ఇంకుడుగుంతలను బృందం సభ్యులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పెరుగ్గూడెం గ్రామ సర్పంచ్ యలమర్తి రేవతి రామకృష్ణ, గోపన్నపాలెం సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం జగనన్న సురక్ష

గ్రామాల్లో ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు



పెదవేగి మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష వెబ్‌సైట్‌లో వివరాలను పరిశీలిస్తున్న దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి



ఎ.గోకవరం జగనన్న ఆరోగ్యసురక్ష సభలో మాట్లాడుతున్న ఉంగుటూరు ఎమ్మెల్యే వాసుబాబు

దెందులూరు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరమని దెందులూరు మండల ప్రత్యేకాధికారి, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖాధికారి ఎస్.కృపావరం అన్నారు. గురువారం గాలాయగూడెం గ్రామ సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. గాలాయగూడెం, నాగులదేవునిపాడు, అక్కిరెడ్డిగూడెం, గంగన్నగూడెం గ్రామాల నుంచి వచ్చిన 376 మంది లబ్ధిదారులకు 20 విభాగాల్లో వైద్యులు ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందచేశారు. వైఎస్సార్‌సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, ఎంపీటీసీ కొంగర రత్నకుమార్ అబ్బాస్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాంచారయ్య, డీఎల్‌పీఓ ఎబీపీవీ లక్ష్మి, సొసైటీ చైర్మన్ తోట అచ్చియ్య, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి లక్ష్మణరావు, నాయకులు గంటా కోటేశ్వరరావు, పెద్దిశెట్టి బసవయ్య, రమణ, కే.శ్రీధర్, రాజేష్, సొంగా వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యత

పెదపాడు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు ఎంత ప్రాముఖ్యత ఇచ్చారో ఆరోగ్యానికి కూడా అంతే ప్రాధాన్యత ఇస్తున్నారని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు తెలిపారు. పెదపాడు మండలంలోని అప్పనవీడు గ్రామసచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరికీ ఆరోగ్యాన్ని అందించాలని ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. ప్రతి ఒక్కరూ ఈ వైద్యశిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో విద్యకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో ఆరోగ్యానికి కూడా అంతే ప్రాముఖ్యత ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పన కనకదుర్గాప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపీచంద్ర దుర్గాప్రసాద్, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి ఆళ్ల సతీష్‌చౌదరి, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, గ్రామ సర్పంచ్ చిన్నాల ఝాన్సీ, మండల ఉపాధ్యక్షురాలు అప్పన పద్మావతి, నాయకులు బత్తుల ఏసురాజు, ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

శిబిరానికి పోటెత్తిన జనం

భీమడోలు: మండలంలోని సచివాలయం నెం.3 పరిధిలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఇంటింటికీ వెళ్లి వైద్య బృందాలు వైద్య పరీక్షలు చేసి 400మందికి కూపన్లు అందజేశారు. భీమడోలు సచివాలయం పరిధిలోని అర్జావారిగూడెం, చినలింగంపాడు, పెద్దలింగంపాడు గ్రామాలకు చెందిన ప్రజలు ఆరోగ్య సురక్ష శిబిరానికి చేరుకున్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన వైద్య సేవల కోసం కేటాయించిన విభాగాలతో పాటు అక్కడ విధులు నిర్వహించే వైద్యుల నుంచి ఏలూరు ఆర్డీవో ఎస్ఎస్‌కే ఖాజావలి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగుల కేస్ స్టడీలను పరిశీలించి వారికి అందుతున్న వైద్య సేవలపై సంబంధిత వైద్యుల నుంచి ఆరా తీశారు. కంటి వెలుగు పథకంలో అవ్వతాతలకు అందించే కళ్లజోళ్లను ఏలూరు ఆర్డీవో వృద్ధులకు అందించారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోష్టికాహార స్టాల్‌ను తిలకించి అక్కడ వండిన ఆహార పదార్థాలను ఆయన రుచి చూశారు. ఈ సందర్భంగా సాధారణ రోగులతో పాటు జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్ వైద్యులు, పూళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారిణి కల్యాణిలు రోగులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు పాము సునీతామాన్‌సింగ్, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, తహసిల్దార్ ఎం.ఇందిరాగాంధీ, డిప్యూటీ తహసిల్దార్ షంషూద్దీన్, గ్రామకార్యదర్శి ఎస్.ఠాగూర్, సచివాలయ ఉద్యోగులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు శ్రీరామ రక్ష

ఉంగుటూరు: జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు శ్రీరామ రక్షలాంటిదని ఉంగటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. గురువారం ఉంగుటూరు మండలం ఎ.గోకవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మిద్దే సత్యవతి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీపీ గంటాశ్రీలక్ష్మి, వైసీపీ మండల కన్వినర్ మరడమంగారావు, తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో ప్రేమాన్విత, డా.సుబరాజు వర్మ, సర్పన్ డా . శివ శంకర్ , వ్యవసాయ సలహామండలి జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, వైసీపీ పంచాయితీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాలగోపి, పి. బాలకృష్ణ, ఎంపీటీసీ దేవదాసు విజయనిర్మల, గ్రామాధ్యక్షుడు కొండ రవికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం దేశానికే ఆదర్శం

పెదవేగి : ప్రజల ఆరోగ్య పరిరక్షణ జగనన్న ప్రభుత్వ లక్ష్యమని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి మండలం దిబ్బగూడెం లక్ష్మీపురం గ్రామం లో గురువారం జరిగిన జగనన్నఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించి పూర్తి స్థాయి ఆరోగ్యాన్ని అందించాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. ప్రజలందరూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ బృందం ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, పెదవేగి ఎంపీపీ తాతా రమ్య, దెందులూరు ఏఎంసీ మాజీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, లక్ష్మీపురం ఎంపీటీసీ, పెదవేగి సొసైటీ చైర్ పర్సన్ పెనుమాక వెంకట సుబ్బారావు. మండల తహసీల్దార్.ఎస్ నాగరాజు, ఎంపీడీవో రాజ్ మనోజ్.ఈవోపీఆర్డీ శ్రీనువాసులు, వైద్యాధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ ఉచిత వైద్యం



గణపవరం మండలం చిలకంపాడులో మాట్లాడుతున్న ఎంపీడీవో జ్యోతిర్మయి

గణపవరం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరమని, ఈకార్యక్రమంలో ప్రాణాంతక వ్యాధులకు కూడా ఉచిత వైద్యసేవలు అందిస్తామని గణపవరం ఎంపీడీవో జ్యోతిర్మయి అన్నారు. గురువారం గణపవరం మండలం చిలకంపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ పేదప్రజలందరికీ నాణ్యమైన వైద్యసేవలు ఉచితంగా మీగ్రామంలోనే అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈఅవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. సర్పంచ్ చుక్కా అప్పారావు మాట్లాడుతూ పతి సచివాలయం పరిధిలో ఉన్న ప్రజలందరి ఆరోగ్య వివరాలు నమోదు చేసి, అవసరమైన వారికి సంబంధిత వైద్య నిపుణులచే ఉచిత వైద్యసేవలు, మందులు ఉచితంగా ఇస్తారని చెప్పారు. ఎంపిటిసి సభ్యుడు పి.వెంకటనారాయణ మాట్లాడుతూ లక్షలు ఖర్చయ్యే వైద్య సేవలెన్నో ఆరోగ్య సురక్షలో ఉచితంగా అందుతాయన్నారు. ఈకార్యక్రమంలో పిప్పర, గణపవరం పీహెచ్‌సీ వైద్యాధికారులు ప్రియాంక, కిరణ్మయి, గైనకాలజిస్టు నీహారిక, జనరల్ మెడిసిన్ రషీద్, ఎంపీహెచ్ఈవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి ప్రవంతి, వైఎస్సార్‌సీపీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



భీమడోలులో వృద్ధురాలికి కళ్లజోడు పెడుతున్న ఏలూరు ఆర్డీవో ఎస్ఎస్‌కే ఖాజావలి



భీమడోలులో వైద్యుల నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్న అధికారులు



పెదపాడు మండలం అప్పనవీడులో మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ



గాలాయగూడెం గ్రామంలో లబ్ధిదారులకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్డులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

అన్ని వర్గాల చెంతకు సంక్షేమ పాలన

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- అడవికొలనులో గడప గడపకు మన ప్రభుత్వం



ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తున్న ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

నిడమర్రు: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాలకు సంక్షేమ పాలనను చేరువ చేశారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. అడవికొలను గ్రామంలో గురువారం సాయంత్రం నుంచి రాత్రి వరకూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుంటూ లబ్దిదారులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌లను ఎమ్మెల్యే వాసుబాబు అందజేశారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పరిపాలనను ప్రతి ఇంటికీ తీసుకెళ్లడం ద్వారా పథకాల లబ్ధి నేరుగా అర్హుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. అడవికొలను రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయన్నారు. వర్షాలు తగ్గిన వెంటనే నిర్మాణ పనులు వేగంగా జరిగేలా కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో పుట్టిన బిడ్డ నుంచి పండు ముసలి వరకు ప్రభుత్వం నుంచి ఏదో ఒక విధంగా లబ్ధి పొందుతున్నామంటూ ప్రజలు ప్రభుత్వ పథకాల పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. స్థానికుల సమస్యలు తక్షణం పరిష్కరించేలా ఎమ్మెల్యే వాసుబాబు గ్రామ సచివాలయ సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కోడే కాశి, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, సర్పంచ్‌లు పాల వెంకటేశ్వరరావు, పుప్పాల మెహర్ కుమార్, పొట్నూరి ఉమా, ముగ్గళ్ల యాకోబు, సొసైటీ అధ్యక్షుడు పోశింశెట్టి గణేష్, పార్టీ గ్రామ అధ్యక్షుడు పాపోలు సుబ్బారావు, నీటి సంఘం అధ్యక్షుడు నిమ్మల బుజ్జి, ఉప సర్పంచ్ ఎం.చిన్న, మాజీ ఎంపీపీ కొండా సంగయ్య, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

జగనన్నకు అండగా ఉందాం

- దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- వంగూరులో గడప గడపకు మన ప్రభుత్వం



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి తదితరులు

పెదవేగి : ప్రజా సంక్షేమం కోసమే పరితపించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందరం అండగా ఉందామని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పేర్కొన్నారు. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు వంగూరు పంచాయతీ పరిధిలోని మెరకతూర్లు, లంబాడిపేట, వంగూరు గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, బాణాసంచా, పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా కుటుంబాలకు చేకూర్చిన లబ్ధిని వివరించారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు తెలుసుకుంటూ ముందుకి సాగారు. పేదలందరికీ మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ నవరత్నాల పేరిట సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నామని చెప్పారు. నాడు–నేడు ద్వారా పాఠశాలలు, ఆసుపత్రులు అభివృద్ధి చేస్తున్నామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్‌సీపీకే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. అర్హత ఉండి పథకాలు అందని వారు ఉంటే, వారి వివరాలు సేకరించి పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు, వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, ఎంపీపీ తాతా రమ్య, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు జానంపేట బాబు, సచివాలయాల మండల కన్వీనర్ కేశన సతీష్, సర్పంచ్ చీలి రూతుజోసెఫ్, ఎంపీటీసీ సభ్యురాలు గొంగటి మరియమ్మప్రేమ్‌చంద్, ఉపసర్పంచ్ జలగం రామ్మోహనరావు, స్థానిక నాయకులు పానుగంటి అశోక్‌బాబు, పానుగంటి నాని, గోపిశెట్టి రాటాలు సత్యనారాయణ, కొట్టే సీతయ్య, పచ్చా విజయ శంకర్, కొట్టే సురేష్‌కుమార్ , మేక శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎస్ నాగరాజు, ఎంపీడీఓ జి రాజ్‌మనోజ్, ఈఓఆర్డీ శ్రీనివాసులు, ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జీవించాలి

ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎం.విక్టర్ ప్రసాద్



అలుగులగూడెంలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న విక్టర్ ప్రసాద్

దెందులూరు: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, కుటుంబ, సమాభివృద్ధి కోసం శాంతియుతంగా జీవించాలని, అలా కాకుండా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టం తన పని తాను చేస్తుందని ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎం.విక్టర్ ప్రసాద్ అన్నారు. గురువారం రాత్రి అలుగులగూడెం గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో బహిరంగ సభ జరిగింది. ఇటీవల అలుగులగూడెంలో దళితులపై జరిగిన దాడి వివరాలను చైర్మన్ విక్టర్ ప్రసాద్ అడిగి తెలుసుకున్నారు. తమపై దాడి చేసి గాయపరిచిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని దళితులు కోరారు. దళితులపై దాడి చేసి గాయపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని నూజివీడు డీఎస్పీని ఆదేశించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఒక్కరి అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల కల్పన కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. విద్య, వైద్యరంగాలకు పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇరుగుపొరుగువారితో ప్రేమ, సేవా భావంతో జీవించాలే తప్ప కక్షలు, కార్పణ్యాలు, గొడవల ఉద్దేశ్యంతో ఉండకూడదన్నారు. అటువంటి వారిపై ప్రభుత్వం ఎప్పుడూ నిఘాతోనే ఉంటుందన్నారు. భవిష్యత్తులో రెండు గ్రామాల మధ్య ఏ గ్రామంలోనూ గొడవలు జరగకుండా మంచి వాతావరణంలో అన్నదమ్ముల మాదిరిగా ఉండాలన్నదని, తమతో పాటు ప్రభుత్వ అభిమతమన్నారు. ఈ దిశగా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్, ఎన్‌టీఆర్ విగ్రహాల వద్ద నూతనంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గ్రామంలో ఉన్న రక్షిత మంచినీటి పథకానికి ఫెన్సింగ్ సౌకర్యం కల్పించాలని దళితులు చైర్మన్ విక్టర్ ప్రసాద్‌ను కోరారు. ఆయన వెంట జిల్లా, మండల అధికారులు, దళిత పెద్దలు ఉన్నారు.

రేపు ఎర్నేని సంతాప సభ

దెందులూరు: రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు, దివంగత ఎర్నేని నాగేంద్రనాథ్ సంతాప సభ ఈ నెల 7వ తేదిన ఏలూరు అశోక్‌నగర్‌లోని వీర మాచనేని వెంకట నారాయణరావు భవన్‌లో మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుందని రైతాంగ సమాఖ్య రాష్ట్ర నాయకులు ఇరుకులపాటి సాంబశివరావు తెలిపారు. జిల్లాలో రైతులు, రైతాంగ సమాఖ్య నాయకులు సంతాప సభకు హాజరుకావాలని ఆయన కోరారు.

అధ్యాపకురాలు ఝాన్సీలక్ష్మి మృతికి సంతాపం

ఉంగుటూరు: నారాయణపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ లెక్చరర్‌గా పనిచేస్తున్న డాక్టర్ బి.ఝాన్సీలక్ష్మి మృతికి సంతాపంగా గురువారం కళాశాల ఆవరణలో సభ నిర్వహించారు. ప్రిన్సిపాల్ టీకే విశ్వేశ్వరరావు అధ్యక్షతన అధ్యాపకులు, సిబ్బంది లెక్చరర్ ఝాన్సీలక్ష్మికి నివాళులర్పించారు. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో ఉండగా గుంటూరులో ఆమె మరణించారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు

గణపవరం: బువ్వనపల్లి యూపీలో శుక్రవారం ఉదయం 9 గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని, 10.30 గంటలకు సరిపల్లెలో జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు సందర్శిస్తారు. సాయంత్రం 4 గంటలకు నిడమర్రు మండలం మందలపర్రు గ్రామంలో 204వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని క్యాంప్ కార్యాలయ ప్రతినిధి సింగులూరి సుభాష్ తెలిపారు.

చేబ్రోలులో..

ఉంగుటూరు: మండలంలోని చేబ్రోలు గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ప్రేమాన్విత తెలిపారు. ఈ శిబిరం ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

నేడు అడవికొలనులో గడప గడపకు మన ప్రభుత్వం

నిడమర్రు: మండలంలోని అడవికొలను గ్రామ సచివాలయం–2 పరిధిలో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

నాడు నేడు పథకం సర్కారీ బడుల పాలిట వరం



గుండుగొలనులో నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంఈవో 1 శ్రీనివాసరావు

భీమడోలు: నాడు నేడు పథకం సర్కారీ బడుల పాలిట వరమని భీమడోలు ఎంఈవో 1 ఈదుపల్లి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని భీమడోలు, గుండుగొలను తదితర గ్రామాల్లో జరుగుతున్న నాడు నేడు పథకం రెండో విడత పనులను గురువారం ఆయన పరిశీలించారు. భీమడోలు ప్లస్ టూ ఉన్నత పాఠశాల(జూనియర్ కళాశాల)కు ప్రభుత్వం 9 అదనపు తరగతుల నిర్మాణానికి రూ.51,94,310 వెచ్చిస్తోంది. నిర్మాణ పనులు చురుగ్గా సాగుతుండడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెలాఖరు నాటికి నాడు నేడు పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉన్నత పాఠశాలలో ఇంటర్ తరగతులు ప్రారంభించిందని, పక్కా భవనాలు అందుబాటులోకి రానున్నాయని ఎంఈవో చెప్పారు. రెండో విడత నాడు నేడు పథకంలో 21 ప్రాథమిక, యూపీ, ఉన్నత పాఠశాలలకు ప్రభుత్వం రూ.2.28 కోట్ల మంజూరు చేసిందన్నారు. ఇప్పటి వరకు రూ.2.25 కోట్ల పనులు పూర్తయ్యాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ బడులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న చిన్నారులకు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని, వాటిన్నింటినీ సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హెచ్ఎంలు గారపాటి సునీత, రెడ్డియ్య తదితరులు పాల్గొన్నారు.